Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents............

జ్ఞానము లేనివాడు ప్రతిమాట నమ్మును. వివేకియైనవాడు తన నడతలను బాగుగా కనిపెట్టును

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To :

**Head office:**
**Editor & Publisher :**
**Bro. Isaac E. Kusuma**
**MALIKIPURAM - 533 253**
**E.G. Dist. (A.P.) India.**

**Branch office:**
AOTLE-INDIA,
P.B.No-28, Jeedimetla P.O.,
Hyderabad - 500 055
Ph: 92989 03470

**Website: www.aotle-india.org**
**E-mail : satyamunakaiporatam@gmail.com**
**Office : Ph: 98493 85038, 92989 03470**

**VOLUME : 13** **SIVAN 5772 (JUNE 2011)** **PAGES:4** **ISSUE 156**

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# యషువ మెస్సీయ, ఆయన శిష్యుల కాలంలో (మొదటి శతాబ్దంలో) ఆదివారం సంఘాలు ఎక్కడ?

క్రైస్తవ బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధములు ఏమంటే -ఆదివారం పునరుత్థాన దినమని, -ఆదివారం ప్రభురాత్రి భోజనమని, -ఆదివారం చందా ప్రోగుచేయుదినమని చెపుతున్నారు. అయితే ఈ మాటలన్నీ పచ్చి అబద్ధములని వాక్యం ఋజువు చేయుచున్నది. క్రొత్తనిబంధనలో ఆదివారం అనే మాట ఎనిమిదిసార్లు మాత్రమే వ్రాయబడినది. ఇంగ్లిష్‌లో అయితే "The first day of the week" వారములోని మొదటి దినము అని వ్రాయబడినది. ఆదివారము అను మాట 1) మత్తయి 28:1, 2) మార్కు 16:2, 3)మార్కు 16:9, 4) లూకా 24:1, 5) యోహాను 20:1, 6) యోహాను 20:19, 7) అ॥కార్య 20:7, 8) 1కొరింథీ 16:2 లో మాత్రమే కనిపించును. ఈ వాక్యములు ఆదివారం ఆరాధనను చేసినట్లు గాని లేక చేయమన్నట్లుగా గాని మనకు ఋజువు చేయుటలేదు. అపోస్తులులందరూ యావె నియామకకాలములను బట్టి (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1) మాత్రమే వారు క్రొత్తనిబంధనలో ఆరాధనలు చేసినారు. అటులనే పండుగలను ఆచరించారు. నిజమైన విశ్వాసికి యషువ మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించిన విధానములు మాత్రమే సమ్మతింపదగినవి. ఆ వివరణలు ఇప్పుడు చూద్దామా! సమాజమందిరములు ఎల్లప్పుడు విశ్రాంతిదినముననే తెరువబడును యెహెజ్కేలు 46:1. అందువలననే మెస్సీయ సమాజమందిరములలో బోధించెను.

**యషువ మెస్సీయ వాడుక (లూకా 4:16, 1పేతురు 2:21)**

| | | | యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | ఆదివారం |
|---|---|---|---|---|
| 1. | **మత్తయి 4:23** | : | యషువ వారి ***సమాజమందిరములలో బోధించుచూ*** (ఎలోహీం) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచూ, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచూ గలిలయయందంతట సంచరించెను | ? |
| 2. | **మత్తయి 9:35** | : | యషువ వారి ***సమాజమందిరములలో బోధించుచూ*** రాజ్యసువార్త ప్రకటించుచూ, ప్రతివిధమైన రోగమును, ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచూ, సమస్త పట్టణములయందును, గ్రామములయందును సంచారము చేసెను | ? |
| 3. | **మత్తయి 12:8** | : | కాగా మనుష్యకుమారుడు ***విశ్రాంతిదినమునకు*** సర్వాధికారియై యున్నాడు | ? |
| 4. | **మత్తయి 12:9** | : | ఆయన అక్కడ నుండి వెళ్లి వారి ***సమాజమందిరములలో*** ప్రవేశించినప్పుడు | ? |
| 5. | **మత్తయి 13:53** | : | యషువ ఈ ఉపమానములు చెప్పి చాలించిన తరువాత, ఆయన అక్కడ నుండి వెళ్ళి స్వదేశమునకు వచ్చి, ***సమాజమందిరములలో*** వారికి బోధించుచుండెను. | ? |
| 6. | **మత్తయి 24:20** | : | అప్పుడు మహాశ్రమ కలుగును గనుక మీరు పారిపోవుట చలికాలమందైనను ***విశ్రాంతిదినమందైనను*** సంభవింపకుండవలెనని ప్రార్థించుడి | ? |
| 7. | **మార్కు 1:21** | : | అంతట వారు కపెర్నహూములోనికి వెళ్ళిరి. వెంటనే ఆయన ***విశ్రాంతిదినమున సమాజమందిరములోనికి*** పోయి బోధించెను. | ? |
| 8. | **మార్కు 1:39** | : | ఆయన గలిలయందంతట వారి ***సమాజమందిరములలో*** ప్రకటించుచూ దయ్యములను వెళ్ళగొట్టుచూ నుండెను | ? |
| 9. | **మార్కు 2:28** | : | అందువలన మనుష్యకుమారుడు ***విశ్రాంతిదినమునకును*** సర్వాధికారియై యున్నాడని వారితో చెప్పెను | ? |
| 10. | **మార్కు 3:1** | : | ***సమాజమందిరములో*** ఆయన మరల ప్రవేశింపగా అక్కడ ఊచ చెయ్యిగలవాడు ఒకడుండెను | ? |
| 11. | **మార్కు 6:2** | : | ***విశ్రాంతిదినము వచ్చినప్పుడు ఆయన సమాజమందిరములో*** బోధింపనారంభించెను | ? |
| 12. | **లూకా 4:15** | : | ఆయన అందరిచేత ఘనతనొంది, వారి ***సమాజమందిరములలో*** బోధించుచూ వచ్చెను. | ? |
| 13. | **లూకా 4:16** | : | తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. ***తన వాడుక చొప్పున విశ్రాంతిదినమందు సమాజమందిరములోనికి*** వెళ్లి, చదువుటకై నిలుచుండగా ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతికియ్యబడెను | ? |
| 14. | **లూకా 4:31** | : | అప్పుడాయన గలిలయలోని కపెర్నహూము పట్టణమునకు వచ్చి, ***విశ్రాంతిదినమున*** వారికి బోధించుచుండెను | ? |
| 15. | **లూకా 4:44** | : | తరువాత ఆయన యూదయ ***సమాజమందిరములలో*** ప్రకటించుచుండెను | ? |
| 16. | **లూకా 6:5** | : | కాగా - మనుష్యకుమారుడు ***విశ్రాంతిదినమునకును*** యజమానుడని వారితో చెప్పెను | ? |
| 17. | **లూకా 6:6** | : | మరియొక ***విశ్రాంతిదినమున*** ఆయన సమాజమందిరములోనికి వెళ్ళి బోధించుచున్నప్పుడు | ? |
| 18. | **లూకా 13:10** | : | ***విశ్రాంతిదినమున*** ఆయన యొక ***సమాజమందిరములో*** బోధించుచున్నప్పుడు పదునెనిమిది యేండ్లనుండి బలహీనపరచు దయ్యము పట్టిన స్త్రీ అచ్చట నుండెను | ? |
| 19. | **యోహాను 6:59** | : | ఆయన కపెర్నహూములో బోధించుచూ ***సమాజమందిరములో*** ఈ మాటలు చెప్పెను | ? |
| 20. | **యోహాను 9:14** | : | యషువ బురదచేసి వాని కన్నులు తెరచిన దినము ***విశ్రాంతిదినము*** | ? |
| 21. | **యోహాను 18:20** | : | యషువ- నేను బాహాటముగా లోకము యెదుట మాటలాడితిని. యూదులందరూ కూడివచ్చు ***సమాజమందిరములలోను దేవాలయములోను*** ఎల్లపుడును బోధించితిని. రహస్యముగా నేనేమియూ మాటలాడలేదు | ? |

**యషువ మెస్సీయ ఎప్పుడు చనిపోయాడు? ఎప్పుడు లేచాడు?**

యషువ మెస్సీయ పస్కా పశువుగా (1కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ప్రకారం బైబిలు మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తారీఖున చనిపోవాల్సిఉంది (లేవీ 23:5, సంఖ్యా 28:16). నీసాన్ 14వ తారీఖు పస్కా సిద్ధపరచు దినమైయున్నది. అదే రోజు ఆయన మ్రానుపై మరణించియున్నాడు. నీసాన్ 15వ తారీఖు పులియని రొట్టెల పండుగ మొదటి దినము (మత్తయి 27:62, మార్కు 15:42, లూకా 23:54, యోహాను 19:31). దానినే హెబ్రీభాషలో ఖోదేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపుదినము/పండుగ విశ్రాంతిదినము) అని అంటారు. యోనా ప్రవచనం ప్రకారం (యోనా 1:17+మత్తయి 12:39,40) ఆయన సమాధిలో మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు ఉండవలసి ఉన్నది. అంటే 72 గంటలు ఆయన సమాధిలో ఉండవలసిఉన్నది. ఆ ప్రకారంగా ఆయన 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తారీఖు అంత్యదినమున ఆయన లేచియున్నాడు. కనుక ఆయన చనిపోయినది నీసాన్ 14, ఆయన పునరుత్థానుడైనది నీసాన్ 17.

చరిత్రకారులు యషువ మెస్సీయ జననమును బి.సి 04 (పర్ణశాలల పండుగలో) నిర్ణయించుట జరిగినది. ఆయన మరణము ఎ.డి 31లో (పస్కా పండుగ) జరిగినది. అక్కడికి ఆయన $33^{1/2}$సంవత్సరములు ఈ భూలోకమందు జీవించి $3^{1/2}$సం॥రాలు మాత్రమే ఆయన సేవ చేయడం జరిగినది. పస్కాలో ఆయన చనిపోయిన తరువాత ఆ సంవత్సరం నీసాన్ 17వ తారీఖు వారపు విశ్రాంతిదినమైయున్నది లూకా 23:56. పస్కానుండి వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) వరకు 7 విశ్రాంతిదినములు లెక్కింపవలసియున్నది లేవీ 23:15-21. ఇప్పుడు ఆ క్యాలెండర్‌ను పరిశీలించండి..

| 1వ దినము ఆదివారము | 2వ దినము సోమవారము | 3వ దినము మంగళవారము | 4వ దినము బుధవారము | 5వ దినము గురువారము | 6వ దినము శుక్రవారము | 7వ దినము శనివారము |
|---|---|---|---|---|---|---|
| | | | నీసాను 14 **మరణించుట** | నీసాను 15 | నీసాను 16 | నీసాను 17 **లేచుట** |
| నీసాను 18 1 | నీసాను 19 2 | నీసాను 20 3 | నీసాను 21 4 | నీసాను 22 5 | నీసాను 23 6 | నీసాను 24 7 **1.విది** |
| నీసాను 25 8 | నీసాను 26 9 | నీసాను 27 10 | నీసాను 28 11 | నీసాను 29 12 | నీసాను 30 13 | జీవ్ 1 14 **2.విది** |
| జీవ్ 2 15 | జీవ్ 3 16 | జీవ్ 4 17 | జీవ్ 5 18 | జీవ్ 6 19 | జీవ్ 7 20 | జీవ్ 1 21 **3.విది** |
| జీవ్ 9 22 | జీవ్ 10 23 | జీవ్ 11 24 | జీవ్ 12 25 | జీవ్ 13 26 | జీవ్ 14 27 | జీవ్ 15 28 **4.విది** |
| జీవ్ 16 29 | జీవ్ 17 30 | జీవ్ 18 31 | జీవ్ 19 32 | జీవ్ 20 33 | జీవ్ 21 34 | జీవ్ 22 35 **5.విది** |
| జీవ్ 23 36 | జీవ్ 24 37 | జీవ్ 25 38 | జీవ్ 26 39 | జీవ్ 27 40 | జీవ్ 28 41 | జీవ్ 29 42 **6.విది** |
| సీవాన్ 1 43 | సీవాన్ 2 44 | సీవాన్ 3 45 | సీవాన్ 4 46 | సీవాన్ 5 47 | సీవాన్ 6 48 | సీవాన్ 7 49 **7.విది** |
| సీవాన్ 8 50 **పెంతెకోస్తు** | | | | | | |

**?**

| | | | | |
|---|---|---|---|---|
| 22. | **లూకా 23:56** | : | యషువ మెస్సీయ మరణానంతరము నీసాన్ 17వ తారీఖు (లూకా 23:56) ***విశ్రాంతిదినము***నాచరించిరి | ? |
| 2. | **నీసాన్ 24** | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది మొదటిది.) | ? |
| 24. | **జీవ్ 1** | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది రెండవది.) | ? |

| | | | | ఆదివారం |
|---|---|---|---|---|
| 25. | జీవ్ 8 | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది మూడవది.) | ? |
| 26. | జీవ్ 15 | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది నాలుగవది.) | ? |
| 27. | జీవ్ 22 | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఐదవది.) | ? |
| 28. | జీవ్ 29 | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఆరవది.) | ? |
| 29. | సీవాన్ 7 | : | ***విశ్రాంతిదినమును*** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఏడవది.) | ? |
| 30. | అ॥కార్య 2:1 | : | ***వారముల పండుగ*** (పెంతెకోస్తు పండుగ) సీవాన్ 8 | ? |
| 31. | అ॥కార్య 3:1 | : | యెరూషలేములోని శృంగారమను యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 32. | అ॥కార్య 8:1 | : | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 33. | అ॥కార్య 8:27 | : | నపుంసకుడు యరూషలేమునకు ఆరాధించుటకు వచ్చిన యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 34. | అ॥కార్య 9:2,20 | : | దమస్కులోని యషువ మెస్సీయ ***సమాజమందిరములు*** | ? |
| 35. | అ॥కార్య 9:28 | : | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 36. | అ॥కార్య 9:31 | : | యూదయ గలిలయ సమరయ సమాజములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 37. | అ॥కార్య 11:22 | : | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 38. | అ॥కార్య 13:1 | : | సిరియా దేశములోని అంతియొకయ సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 39. | అ॥కార్య 13:5 | : | కుప్రలోని సలామి సమాజమందిరము: సలామిలో ఉండగా యూదుల ***సమాజమందిరములలో*** ఎలోహీం వాక్యము ప్రచురించుచుండిరి | ? |
| 40. | అ॥కార్య 13:14 | : | అప్పుడు వారు పెర్గె నుండి బయలుదేరి పిసిదియలోనున్న అంతియొకయకు వచ్చి విశ్రాంతిదినమందు ***సమాజమందిరములలోనికి*** వెళ్లి కూర్చుండిరి | ? |
| 41. | అ॥కార్య 13:27 | : | యెరూషలేములో కాపురముండువారును, వారి అధికారులును ఆయననైనను ***ప్రతివిశ్రాంతిదినమున*** చదవబడుచున్న ప్రవక్తల వచనములనైనను గ్రహింపక .. | ? |
| 42. | అ॥కార్య 13:42 | : | వారు ***సమాజమందిరములోనుండి*** వెళ్ళుచుండగా ఈ మాటలను ***మరునటి విశ్రాంతిదినమున*** చెప్పవలెనని (అన్య)జనులు వేడుకొనిరి | ? |
| 43. | అ॥కార్య 13:44 | : | ***మరునటి విశ్రాంతిదినమున*** దాదాపుగా ఆ పట్టణమంతయు ఎలోహీం వాక్యమును వినుటకు కూడివచ్చెను | ? |
| 44. | అ॥కార్య 14:21 | : | ఈకొనియలో జరిగినదేమనగా, వారు కూడి యూదుల సమాజమందిరములో ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు యూదులును గ్రీసు దేశస్థులును విశ్వసించిరి | ? |
| 45. | అ॥కార్య 14:23 | : | లుస్త్ర, దెర్బె, ఈకొనియ ***సమాజమందిరములో*** (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 46. | అ॥కార్య 14:25 | : | పెర్గెలో వాక్యము బోధించి అత్తాలియాకు దిగివెళ్ళిరి (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 47. | అ॥కార్య 14:27 | : | అంతియొకయ సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 48. | అ॥కార్య 15:3 | : | అంతియొకయ సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 49. | అ॥కార్య 15:4 | : | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 50. | అ॥కార్య 15:21 | : | ***సమాజమందిరములలో ప్రతి విశ్రాంతిదినమున*** మోషే లేఖనములు చదువుటవలన మునుపటి తరములనుండి అతని నియమమును ప్రకటించువారు ప్రతిపట్టణములో ఉన్నారని చెప్పెను | ? |
| 51. | అ॥కార్య 15:22 | : | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 52. | అ॥కార్య 15:23 | : | అంతియొకయ, సిరియా, కిలికియ సమాజములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 53. | అ॥కార్య 16:5 | : | సమాజములు విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను | ? |
| 54. | అ॥కార్య 16:13 | : | ఫిలిప్పీ సమాజమందిరము: ***విశ్రాంతిదినమున*** గవిని దాటి నదీతీరమున ప్రార్థన జరుగుననుకొని అక్కడకు వచ్చి కూర్చుండి, కూడివచ్చిన స్త్రీలతో మాటలాడుచుంటిమి | ? |
| 55. | అ॥కార్య 17:1 | : | వారు అంఫిపొలి, అపొల్లోనియ పట్టణములమీదుగా వెళ్లి థెస్సలోనీకకు వచ్చిరి. అక్కడ ***యూదుల సమాజమందిర***మొకటి యుండెను. | ? |
| 56. | అ॥కార్య 17:2 | : | గనుక ***సౌలు తన వాడుకచొప్పున సమాజపువారియొద్దకు*** వెళ్లి .....***మూడు విశ్రాంతిదినములు*** తర్కించుచుండెను. | ? |
| 57. | అ॥కార్య 17:10 | : | వెంటనే సహోదరులు రాత్రివేళ సౌలును సీలను బెరయకు పంపించిరి. వారు వచ్చి ***యూదుల సమాజమందిరములో*** ప్రవేశించిరి | ? |
| 58. | అ॥కార్య 17:17 | : | కాబట్టి ***సమాజమందిరములలో*** యూదులతోను భక్తిపరులైనవారితోను ప్రతిదినమున సంతవీధిలో తన్ను కలిసికొనువారితోను తర్కించుచు వచ్చెను | ? |
| 59. | అ॥కార్య 18:4 | : | ఏథెన్సులోని కొరింథి సమాజము: అతడు ***ప్రతి విశ్రాంతిదినమున సమాజమందిరములో*** తర్కించుచూ యూదులను, గ్రీసుదేశస్థులను ఒప్పించుచుండెను | ? |
| 60. | అ॥కార్య 18:18 | : | కేంక్రేయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 61. | అ॥కార్య 18:19 | : | ఎఫెస్సు సమాజమందిరము: తాను మాత్రము ***సమాజమందిరములో*** ప్రవేశించి యూదులతో తర్కించుచుండెను | ? |
| 62. | అ॥కార్య 18:27 | : | అకయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 63. | అ॥కార్య 19:8 | : | అతడు ***సమాజమందిరములోనికి వెళ్ళి*** ప్రసంగించుచు, ఎలోహీం రాజ్యమును గూర్చి తర్కించుచు ఒప్పించుచు ధైర్యముగా మాటలాడుచు మూడునెలలు గడిపెను. | ? |
| 64. | అ॥కార్య 20:6 | : | త్రోయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 65. | అ॥కార్య 20:15 | : | అస్సు, మిలేతు సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 66. | అ॥కార్య 21:3,4 | : | తూరులోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 67. | అ॥కార్య 21:7 | : | తోలెమయి సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 68. | అ॥కార్య 21:8 | : | కైసరియలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 69. | అ॥కార్య 21:17 | : | యెరూషలేములోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 70. | 1కొరింథీ 16:19 | : | ఆసియాలోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 71. | రోమా 16:4 | : | అన్యజనులలోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| **సహోదరుల ఇంట ఉన్న సమాజములు:** | | | | ? |
| 1. | రోమా 16:4 | : | అకుల్ల, ప్రిస్కిల్ల ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 2. | 1కొరింథీ 16:19 | : | అకుల్ల, ప్రిస్కిల్ల ఇంట ఉన్న సమాజము(తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 3. | ఫిలేమోను 1:2 | : | ఫిలేమోను ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 4. | కొలస్సీ 4:15 | : | నుంప ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబూ 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |

పై వాక్యాధారములన్నియు మొదటి శతాబ్దంలో యషువ మెస్సీయ, ఆయన శిష్యులు విశ్రాంతిదినముననే ఆరాధనకు కూడినట్లు ఋజువు చేయుచున్నవి. ఆదివారం ఆరాధన అనునది అపోస్తలులకు అసలు తెలియనే తెలియదు. అదేవిధముగా ఆయన పేరు యషువ మెస్సీయ అని మాత్రమే ఆయన శిష్యులైన అపోస్తలులకు తెలుసు. ఆ నామమునే వారు ప్రకటించారు, ఆ నామములోనే వారు బాప్తీస్మములు ఇచ్చియున్నారు. ఆ నామమునే వారు బోధించారు. అపోస్తలుడైన సౌలు ఆరాధించుటకు యెరూషలేము యావె ఆలయమునకు వెళ్ళాడని అ॥కార్య 22:17, 24:11 వచనములు ఋజువు చేయుచున్నవి. యావె నియామక కాలములను (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1, యెహెజ్కేలు 46:1,3,9) ఆచరించుటకు యెరూషలేములోని యావె ఆలయమునకు వెళ్ళెడివాడు అ॥కార్య 18:21, అ॥కార్య 20:16. యషువ మెస్సీయను నమ్మినవారిని సమాజమందిరములలోనే హింసించినట్లు అ॥కార్య 9:23, 22:19, 26:11 వాక్యములు ఋజువు చేయుచున్నవి. గనుక ఆది అపోస్తలులు యావె నియామక కాలములను తెలియపర్చు బైబిల్ క్యాలెండరును అనుసరిస్తూ వారు విశ్రాంతిదినములలో మాత్రమే ఆయనను ఆరాధన చేసినట్లు పై లేఖనభాగములన్నియూ ఋజువుచేయుచున్నవి.

మూడవ శతాబ్దంలో అబద్ధబోధకులు బయలుదేరి ఆదివారం ఆరాధనలు మొదలుపెట్టారు. వాళ్ళే ఆదివారం పునరుత్థానదినమని, ఆదివారం రొట్టె అని, ఆదివారం చందా అని విశ్వాసులను మోసగించడం చేసారు. ఆ మోసంలోనే క్రైస్తవలోకం అంతా మోసపోయింది. మెస్సీయ అను మాటను మరుగుచేసి క్రిస్టోస్ (క్రీస్తు) అని, షబ్బాత్ ఆరాధనను మరుగుచేసి ఆదివారపు ఆరాధనను ప్రవేశపెట్టి, నీసాన్ 14 మరణదినమును మరుగుజేసి గుడ్‌ఫ్రైడే అనియు, నీసాను 17 పునరుత్థానదినమును మరుగుచేసి ఆదివారం ఈస్టర్ అనియు, పస్కాను మరుగుచేసి ప్రభురాత్రి భోజనమనియు, పర్ణశాలల పండుగను మరుగుచేసి క్రిస్మస్ అనియు, నీసాన్ 1ని మరుగుచేసి జనవరి 1 జానస్ దేవత ఆరాధనను ప్రవేశపెట్టి అదేరీతిగా ఇంకా ఎన్నో విషయములు ముంచుడు బాప్తీస్మమునకు బదులు చిలకరింపును, మొదలగు ఎన్నో మార్పులు చేసి ఆఖరికి బైబిల్ తర్జుమా అంటూ నామమును మార్చివేసి క్రైస్తవులను నరకాగ్నికి నడిపించుట జరిగినది. అదే నేడును కొనసాగుచున్నది. సత్యము సంతవీధిలో పడియున్నది. దానిని గ్రహించువారు ఇరుకు మార్గములో ప్రవేశించి పోరాడుచున్నారు. విశాలమార్గమైన ఆదివారపు ఆరాధనలో అనేకులు నాశనమునకు పోవుచున్నారు. సత్యవంతులైన మీరు ఈ విషయములను గ్రహించగలరని ఆశిస్తున్నాము.


చాలామంది క్రైస్తవ బోధకులు "షబ్బాతు"కు వ్యతిరేకంగా చాలా పుస్తకాలు వ్రాసారు. చాలా చోట్ల చాలా నీచంగా సబ్బాతీయులపై ప్రసంగాలు చెయ్యడం, ఛాలెంజ్‌లు చేయడం నేను విన్నాను. అయితే వీళ్ళెవరికీ సెవంత్‌డే అడ్వంటిస్ట్‌లు గాని లేక ఇతర గ్రూపులైన సబ్బాతువారు సరియైన సమాధానం చెప్పలేకపోవడంతో, వీరు బోధించేదే సత్యమని భ్రమపడుచూ అడ్డూ అదుపులేని విధంగా పేట్రేగిపోతున్నారు. ఇట్టి అబద్ధబోధకులకు సరియైన సమాధానం వాక్యప్రకారం చెప్పాలనే దృఢసంకల్పంతో "అబద్ధబోధకుల ఆదివారం ఆరాధన, అబద్ధబోధకుల గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే, అబద్ధబోధకుల క్రిస్మస్" మొదలగు పత్రికలు నేను ప్రింట్‌చేసి క్రైస్తవ ప్రపంచానికి అందించాను. దానితో కొంచెం ఈ అబద్ధబోధకులకు బ్రేక్ పడింది. విశ్వాసులు సహితం ఆలోచించడం మొదలుపెట్టారు. బైబిలు తిరగేసి పరిశీలిస్తున్నారు. అందునుబట్టి పరమతండ్రికి వందనములు. ముఖ్యంగా "షబ్బాతు"కు వ్యతిరేకంగా బోధించే బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధాలు ఏమంటే:-

**1. ఆదివారం పునరుత్థాన దినం.................................మార్కు 16:9**
**2. ఆదివారం రొట్టె-ద్రాక్షారసం.................................అ॥కార్య 20:7**
**3. ఆదివారం చందా ఎత్తడం.....................................1కొరింథీ 16:1-3**

ఈ మూడు రిఫరెన్సుల మీద వీళ్ళ అబద్ధబోధ కట్టబడి ఉంది. దీనికి తోడు మెస్సీయ వచ్చి ధర్మశాస్త్రం కొట్టిపారేశాడని కొలస్సీ 2:15-17, ఎఫెస్సీ 2:14 చూపిస్తారు. సహజంగా క్రైస్తవ విశ్వాసులకు ఉన్న బలహీనత ఏమంటే, ఎవరైనా ఏదైనా ఒక వాక్యం చూపించగానే దాని ముందు వెనుకలు ఆలోచించకుండా నమ్ముతారు. దానిని ఆసరాగా తీసుకొని ఈ అబద్ధబోధకులు క్యాష్ చేసుకుంటున్నారు. వాళ్ళని బోధకులు కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారు. ఎవరైనా కొంచెం వాక్యంలో బలంగా ఉంటే వాళ్ళకి బోధకులు దూరంగా ఉంటారు. యోసేపు చొక్కా చూసి యాకోబు మోసపోయాడు (ఆది 37:31-35) యోసేపు చొక్కా చూసి పోతీఫర్ మోసపోయాడు (ఆది 39:6-20). అలా వాక్యం చూసి మోసపోతున్నారేగాని దాని వెనుక ఉన్న సత్యాన్ని గ్రహించుటలేదు. సత్యమైనది దూరముగాను బహులోతుగాను ఉన్నది, దాని పరిశీలన చేయగలవాడెవడని (ప్రసంగి 7:24) ప్రసంగి ప్రశ్నించుచున్నాడు. నిజమనేది నిలకడమీద తెలుస్తాది గాని చూపించే సాక్ష్యం మీద ఆధారపడిలేదు. (అది సాక్ష్యమా? అబద్ధసాక్ష్యమా?) అది వాక్యమా? లేక వారి అబద్ధమును కప్పిపుచ్చుకొనుటకు వాడుకుంటున్న వాక్యమా? అనునది సత్యాన్వేషులు కనిపెట్టాలి. వారు మాత్రమే కనిపెట్టగలరు. దావీదు మహారాజు తెకోవ స్త్రీని (2సమూ 14:1-21) కనిపెట్టినంత చక్కగా అమ్నోనును (2సమూ 13:1-21) కనిపెట్టి ఉంటే, తామారు జీవితం నాశనమయ్యేది కాదు. **అటులనే విశ్వాసులైన మీరు ముందు మీ బోధకులను కనిపెట్టండి. మీరు ఎంతసేపూ ఇతర బోధకులు చెప్పేది తప్పు, ఇతర బోధకులు అబద్ధబోధకులు అని అనుకుంటున్నారు గాని, మీ బోధకులే/మీ అయ్యగార్లే అబద్ధబోధకులేమో కొంచెం కనిపెట్టి చూడండి. సత్యమేదో మీకే తెలుస్తుంది.** చూడండి, మన మాదిరి మన గురువు యషువ మెస్సీయ సాతానుని ఎలా కనిపెట్టాడో : మత్తయి 4:1-11. సాతానుకు ఎలా సమాధానం చెప్పాడో చూసారు గదా! పేతురులో ఉన్న సాతానుని కూడా ఎలా పసిగట్టాడో అదీ చదవండి మత్తయి 16:22,23. గనుక అబద్ధబోధకులు చూపించే వాక్యములలో ఉన్న అబద్ధాలు ఇప్పుడు పరిశీలిద్దాం!

**1. ఆదివారం పునరుత్థాన దినమా? :** యషువ మెస్సీయ పస్కా పశువుగా (1కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ప్రకారం బైబిలు మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తారీఖున చనిపోవాల్సి ఉంది (లేవీ 23:5, సంఖ్యా 28:16). నీసాన్ 14వ తారీఖు పస్కా సిద్ధపరచు దినమైయున్నది. అదే రోజు ఆయన మ్రానుపై మరణించియున్నాడు. నీసాన్ 15వ తారీఖు పులియని రొట్టెల పండుగ మొదటి దినము (మత్తయి 27:62, మార్కు 15:42, లూకా 23:54, యోహాను 19:31). దానినే హెబ్రీభాషలో ఖోదేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపుదినము/పండుగ విశ్రాంతిదినము) అని అంటారు. యోనా ప్రవచనం ప్రకారం (యోనా 1:17+మత్తయి 12:39,40) ఆయన సమాధిలో మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు ఉండవలసి ఉన్నది. అంటే 72 గంటలు ఆయన సమాధిలో ఉండవలసి ఉన్నది. ఆ ప్రకారంగా ఆయన 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తారీఖు అంత్యదినమున ఆయన లేచియున్నాడు. కనుక ఆయన చనిపోయినది నీసాన్ 14, ఆయన పునరుత్థానుడైనది నీసాన్ 17. గనుక "గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే" అనునది అబద్ధబోధకులు క్రైస్తవులను మోసగించడానికి ఉపయోగించిన ఒక అస్త్రం. **బైబిలు తేది చెప్తుంటే, ఈ అబద్ధబోధకులు వారమును చూపించి మోసగిస్తున్నారు.** గనుక బైబిల్ క్యాలెండరు ప్రకారం మొదటి నెలయైన నీసాన్ 14వ తేదీ మరణ దినం నీసాన్ 17వ తేదీ మెస్సీయ పునరుత్థాన దినం. అది ఆదివారం కాదు.

**2. ఆదివారం రొట్టె-ద్రాక్షారసమా? :** అ॥కార్య 20:7 వచనం అనేక ఇంగ్లీష్ బైబిళ్ళలో శనివారము సాయంకాలమున అని వ్రాయబడిఉంది. కొన్ని ఇంగ్లీష్ బైబిళ్లలో వారములోని మొదటి దినమున అని ఉంది. ఇంతకీ అది ఎప్పుడు? బైబిలు కాలమానప్రకారం సాయంత్రం నుండి మరుసటి సాయంత్రం వరకూ ఒక రోజు ఆది 1:5, లేవీ 23:32, లూకా 23:54 గనుక అది ఎప్పుడో ఇప్పుడు చూద్దాం. సాయంకాలంతో రోజు ప్రారంభమవుతుంది గనుక అ॥కార్య 20:7 పరిశీలిద్దాం.



మూడవ శతాబ్దంలో ఆదివారం ఆరాధనను ప్రవేశపెట్టిన రోమన్ కథోలిక్ చక్రవర్తి **కాన్‌స్టంటైన్**

**అ॥కార్య 20:7 అనేక తర్జుమాలలో:**

అనేకమైన బైబిలు తర్జుమాలలో ఈ వాక్యము అపోస్తలులు షబ్బాతు దినమున, షబ్బాతు జరిగిపోయిన సాయంత్రమున అనగా శనివారము రాత్రి కూడుకున్నట్లు తెలియపర్చుచున్నది.

1. **ది న్యూ ఇంగ్లిష్ బైబిల్** : "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
2. **కంకార్డెడ్ వెర్షన్** : "షబ్బాతు దినములలో ఒక దినము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."
3. **ది న్యూ టెస్ట్‌మెంట్ బై విల్లియం బార్క్లీ** : "శనివారము సాయంత్రమున మేము భోజనము చేయుటకు కూడినప్పుడు...
4. **గుడ్ న్యూస్ ఫర్ మోడరన్ మేన్** : "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు...."
5. **డయాగ్లాట్** : (ఒక ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ బై బెన్ విల్సన్) "షబ్బాతులలో మొదటన, మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."
6. **ది కింగ్‌డమ్ ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్టర్స్:** : "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు........."
7. **న్యూ ఇంటర్‌నేషన్ వెర్షన్ ఇంటర్‌లైనర్ గ్రీకు/ఇంగ్లిష్ న్యూటెస్ట్‌మెంట్** : "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము కూడినప్పుడు.........."
8. **ది ఇంటర్‌లైనర్ హిబ్రూ/గ్రీకు ఇంగ్లిష్ బైబిలు** : "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు..........."
9. **ది జ్యూయిష్ న్యూటెనస్టమెంట్** : "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు
10. **ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్** : "షబ్బాతులలో మొదటన మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు......."
11. **నోగ్రేటర్ లవ్ బై రుచుంగా పొడైట్** : "శనివారము సాయంత్రమున మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు...."
12. **హోలీబైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ. బి. టి. సి** : "శనివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు ......."
13. **ది న్యూ టెస్ట్‌మెంట్ ఇన్ ది లాంగ్వేజ్ టుడే: బై విలియం ఎఫ్. బెక్.**: "శనివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."
14. **న్యూ వర్ల్డ్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది హోలీ స్క్రిప్చర్స్** : వారములోని మొదటిదినమున మేము సహవాస భోజనము చేయుటకు కూడినప్పుడు
15. **కింగ్ జేమ్స్ వెర్షన్** : "వారములోని మొదటి దినమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**గమనిక : బైబిలు కాలమాన ప్రకారం సాయంత్రం 6 గంటలనుండి మరునటి సాయంత్రం 6 గంటలకు (24 గంటలు) ఒక దినము.**

చదవండి ఈ వాక్యాలు ఆది 1:5, లేవీ 23:32, యోహాను 11:9, నెహెమ్యా 13:19, నిర్గమ 12:18, బైబిలు పరంగా ప్రతీ దినమునకు ముందు రాత్రి తర్వాత పగలు వచ్చును. అ॥కార్య 20:7-10 వచనములు శనివారం రాత్రి జరిగిన సన్నివేశాల్ని ఎత్తిచూపిస్తున్నాయి. అ॥కార్య 20:11. తెల్లవారు వరకు సంభాషించిన తరువాత సౌలుగారు బయలుదేరి వెళ్ళినట్లు చూడగలము.

| శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు) | ఆదివారం పగలు |
|---|---|
| – సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట.................. అ॥కార్య 20:7 | – సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట.................. అ॥కార్య 20:11 |
| – అర్ధరాత్రి వరకూ ప్రసంగించుట.................. అ॥కార్య 20:7 | – సహోదరులను అస్సులో కలుసుకొనుట.................. అ॥కార్య 20:13 |
| – మేము కూడియున్న మేడగదిలో అనేక దీపములుండెను.................. అ॥కార్య 20:8 | – ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట.................. అ॥కార్య 20:14 |
| – ఐతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట.................. అ॥కార్య 20:9 | **గమనిక : సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన?** |
| – సౌలు క్రిందకి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట.................. అ॥కార్య 20:10 | **సౌలుగారి వాడుక విశ్రాంతిదినమున సమాజమందిరములలోనికి వెళ్ళి** |
| – మరలా రొట్టె విరిచి తినుట, అంటే ఆహారము తినుట.................. అ॥కార్య 20:11 | **ఆరాధించుట**.................. అ॥కార్య 17:2, 1కొరింథీ 11:1 |
| – తెల్లవారు వరకూ విస్తారముగా సంభాషించి బయలుదేరుట.................. అ॥కార్య 20:12 | |
| – చిన్నవానిని బ్రతికించి వారికి విశేషమైన ఆదరణ కలిగించుట.................. అ॥కార్య 20:12 | |

**ఆ ది వా ర ము**

అపోస్తలుడైన సౌలు 3వ మిషనరీ ప్రయాణంలోని ఒక సన్నివేశం యిది. పులియని రొట్టెల దినములు (నీసాన్ 15,16,17,18,19,20,21) అయిన తర్వాత మేము ఓడ ఎక్కి ఫిలిప్పీ విడిచి అయిదు దినములలో (నీసాన్ 22,23,24,25,26) త్రోయకు వచ్చి అచ్చట వారి యొద్ద ఏడు దినములు (నీసాన్ 27,28,29,30, జీవ్ 1,2,3) గడిపితిమి. జీవ్ 4న జరిగిన సంగతులు అ॥కార్య 20:7లో రికార్డు చేయబడినది. అది రాత్రివేళ జరిగిన సంఘటన. పగలు సౌలుగారు ఓడ ప్రయాణంలో ఉన్నాడు. సౌలు ఆదివారం ఆరాధన ఎక్కడ చేసాడు? పగలంతా ప్రయాణంలో ఉంటే ఆరాధన ఎక్కడ జరిపించాడు? గనుక సత్యాన్వేషులు ఆలోచించండి. కంపానియన్ బైబిలు: బై ఇ. డబ్ల్యూ బుల్లింగర్ యొక్క నోట్స్ కూడా చదవండి.

అ॥కార్య 20:6,7 మరియు అ॥కార్య 2:42 చదివితే "రొట్టె విరుచుట" అంటే సాధారణ ఆహారము వారు భుజించినది మాత్రమేనని (అ॥కార్య 2:42,46) గ్రహించవలసియున్నది. "రొట్టె" వారి సాధారణ ఆహారం (కామన్ మీల్)... అందుకే మెస్సీయ రొట్టెలు పంచి యిచ్చేవాడు. చదవండి ఈ వాక్యాలు: అయిదువేలమందికి మత్తయి 14:15-21, నాలుగువేలమందికి మార్కు 8:1-9, ఎమ్మాయి మార్గంలో లూకా 27:33-35, అలాగే యోహాను 6:26,27, సౌలుగారు ఓడలో విరిచినది అ॥కార్య 27:33-35, అర్ధరాత్రి తినినది అ॥కార్య 20:7-10, శిష్యులు ఇంటింటా తినినది అ॥కార్య 2:42-46, ఇవన్నీ సాధారణ ఆహారంగా వారు తినిన రొట్టెలు. "రొట్టె" అని కనిపించిన చోటెల్లా ప్రభురాత్రి భోజన సంస్కారం అని భ్రమించుట సంస్కారం కాదు, గనుక ఆదివారం, ఆదివారం అపోస్తలులు రొట్టెవిరిచారని చెప్పుట, ద్రాక్షారసము త్రాగారని బోధించుట వాక్యవిరోధపు బోధయైయున్నది.

**3.ఆదివారం చందా ఎత్తడమా?:** 1కొరింథీ 16:1-3, వరకూ చదివారు కదా! ఒక్క నిమిషం ఆగండి. యూదులు షబ్బాతు దినమున మనీట్రాన్స్‌యాక్షన్స్ చెయ్యరు. షబ్బాత్ అంటే విశ్రాంతిదినం అయ్యిపోగానే (మత్తయి 28:1) ఆదివారం వచ్చేస్తుంది గనుక, అప్పుడు ఇచ్చు-పుచ్చుకొను విషయాలు చేస్తారు. గనుక శనివారం సమాజంగా కూడి (హెబ్రీ 10:24) ఆరాధనలు ముగిసిన తర్వాత యెరూషలేములోను, యూదయలోను సహోదరులకు కరువు తటస్థించినందున (అ॥కార్య 11:27-30) వారి కొరకై ప్రోగుచేయుచున్న చందా అది. కానుకలు, దశమభాగములు మొ॥గు అర్పణలన్నీ షబ్బాతు దినమున ఆరాధనలో వారు సమర్పిస్తారు. అది పరమతండ్రికి చెందినవి. ఈ 1కొరింథీ 16:1-3 చందా కరువులో ఉన్న పరిశుద్ధుల నిమిత్తమైనది. 2కొరింథీ 9:1-12 అపోస్తలులు కరువులో ఉన్న పరిశుద్ధుల కొరకు చందా పోగుచేసి వారికి పంపిస్తుంటే, ఈ వాక్యం చూపించి ఆదివారం చందా అని కరువులో ఉన్న వారికి యివ్వవలసిన సొమ్ము కూడా ఆ అబద్ధబోధకులు ప్రజల దగ్గర దోచేస్తున్నారంటే : ఈ ప్రజలకు తెలిసిన వాక్యమేమిటి? వారి బోధకులు చెప్పే సత్యమేమిటి? గనుక ఆలోచించండి.

# మహా మంచి భక్తులే కాని తండ్రి చిత్తం ఎరుగరు

రాజైన దావీదు అలసట నొంది బలహీనముగా ఉన్నాడని గ్రహించిన అహీతోపేలు అతనిని బెదిరించి, హతము చేసేసి, తన రాజ్యమును దోచేసి దావీదు యొక్క దుర్మార్గపు కుమారుడైన అబ్షాలోమును రాజుగా చేసేసి, ఆ రాజ్యంలో ఇతనొక గొప్ప భక్తుడిలా వెలగాలనుకున్నాడు. చదవండి 2సమూ 17:1-4., అహీతోపెలు అంటే సామాన్యమైన భక్తుడు కాదండి. చాలా సూపర్ భక్తుడు. చదవండి ఎలాంటి సూపర్ భక్తుడో మీకే తెలుస్తుంది 2సమూ 16:23. ఇతడు దావీదుకు-అబ్షాలోమునకు కూడా చాలా నమ్మకస్తుడు. ఎంత నమ్మకస్తుడైతే ఏముందండి మన యషువ మెస్సీయ చెప్పినట్లు "ఎవడూ ఇద్దరు యజమానులకు దాసుడు కాలేడు గదా" ఒకర్ని ప్రేమించి వేరొకర్ని ద్వేషించాలి. ఇది మాత్రం తప్పదు. దెబ్బ-దెబ్బ చూసుకునే సమయం వచ్చేసరికి ఏదో ఒకపక్షమునకు తప్పనిసరిగా చేరి ఉండాలి. అందుకే ఎంతోమంచి భక్తుడైన అహీతోపెలు అబ్షాలోము పక్షమున చేరి దావీదు విషయమై కుట్రపన్ని, జనులందరినీ అబ్షాలోము పక్షమునకు త్రిప్పుటకు, దావీదును అల్లరి చేయడానికి నిర్ణయించుకొని ఇశ్రాయేలీయులందరికీ ఒకబోధ చేసాడు. ఆ బోధ ఆత్మవివేకములేని ఇశ్రాయేలు పెద్దలందరికీ+రాజు అయ్యిపోవాలని పగటికలలు కంటున్న అబ్షాలోముకు ఎంతో యుక్తంగా ఉంది. అయినా దావీదు మహారాజును పడగొట్టడమంటే చిన్న విషయం కాదని గ్రహించిన అబ్షాలోము "హూషై" అనే ఇంకొక మంచి భక్తుడ్ని పిలిపించి ఎంక్వయిరీ చేయిస్తున్నాడు. హూషైకి కూడా తెలుసు దావీదు ఎలాంటివాడో. అందుకే చాలా జాగ్రత్తగా ఉండమని అబ్షాలోమును హెచ్చరించాడు 2సమూ 17:5-10. ఇంత గొప్పగా అబ్షాలోమును హెచ్చరించిన హూషై కూడా దావీదుమీద తప్పుడు ఆలోచనే చెప్పాడు 2సమూ 17:11-14. ఈ మధ్యలోనే జరిగిపోతుంది దుర్మార్గుల రాజకీయము-పరమతండ్రి చిత్తము. భక్తుడైనా, భక్తిహీనుడైనా స్వార్థమనేది మనిషిలో ప్రవేశిస్తే వారు ఏమి చేయడానికైనా సాహసం చేసేస్తారు. రక్తసంబంధులే కాదు, స్నేహాలే కాదు, ప్రేమే కాదు, ఎలాంటి సన్నిహిత సంబంధాన్నైనా తెంచేసుకోగలరు. అంతవరకూ ప్రేమగా ఉన్నవారు సహితం ఎలాంటి నీచమైన మాటలైనా మాట్లాడగలరు. అది మానవనైజం. కాని పరమతండ్రి బిడ్డలకు ఒక నీతి-నియమం ఉంటుంది. అందుకే వారు, వీరంత నీచంగా ప్రవర్తించలేరు. అప్పణంగా రాజైపోతూ రాజ్యం తన చేతిలోకి వచ్చేస్తుందంటే తండ్రిని చంపడానికి కూడా వెనుకాడని నీచుడు అబ్షాలోము. దావీదు రాజ్యమును సంపాదించడం కోసం, దావీదు ప్రజలను దోచుకోవడం కోసం అబ్షాలోము నటిస్తున్న నటన చూడండి 2సమూ 15:1-6., వీడు రాజు కాకపోయినా గాని వీడికొక రథం+భటులను సిద్ధపరచుకున్నాడు. వీడు తీర్పరి కాకపోయినా గాని తీర్పరిలా నటిస్తున్నాడు. వీడు ఒక పక్షం వినడమే గాని రెండవ పక్షము (సామెతలు 18:17) వినకుండా తీర్పు చెపుతున్న దుష్టుడు. రాజుకన్నా నేనే చాలా బాగా ప్రజలను ఏలేస్తాను అని అంటున్న లూజుగాడు. వేశ్యవలె ప్రతివాడికి ముద్దులు పెట్టేస్తున్నాడు. ఇలాంటి పనికిమాలిన వినయ-విధేయతలు ప్రదర్శించి ప్రజలను తన వైపు త్రిప్పుకుంటున్నాడు. ఆఖరికి వీడు ఏమయ్యాడో మీకు తెలుసుగదా! వీడికి మద్దతు ప్రకటించిన భక్తుడైన అహీతోపెలు గారి సంగతి కూడా చదవండి 2సమూ 15:30-31, 17:23., భక్తుడైన అహితొపెలును దావీదు ఎలోహీం ఆలోచనకారుడుగా (16:23) ఎంచెడివాడు. కాని అహితొపెలు దావీదు బలహీనతను ఆసరాచేసుకొని (17:1-4) దావీదు రాజ్యమును దోచెయ్యడానికి, ఆఖరికి దావీదును చంపడానికి ప్రయత్నించాడు. చావుకి చావే సమాధానం అన్నట్లుగా అహితొపెలు ఉరి పెట్టుకొని చనిపోవలసివచ్చింది (17:23). అటులనే కన్నతండ్రినే చంపడానికి వెనుకాడని కుమారునికి కూడా కఠినమైన చావు (18:14-15) తప్పలేదు. మనం ఏది విత్తుకుంటామో అదే కోసుకుంటాం.

బలహీనత గూర్చి కూడా చెప్పనివ్వండి. బలహీనత అంటే జారత్వము, వ్యభిచారము, త్రాగుడు, దొంగతనము, మోసగించడం మొ॥నవి మాత్రమే కాదండి.."మంచితనం" కూడా ఒక బలహీనతే. "మమకారము" కూడా ఒక బలహీనతే. "ప్రేమ" అనేది కూడా ఒక బలహీనతే. అటులనే "జాలి" పడడం కూడా ఒక బలహీనతే. ఇవి మంచి మనుష్యుల బలహీనతలు.

నాకు తెలిసిన ఒక మంచి బ్రదర్ ఉన్నారు. ఎవరైనా తనకు వాళ్ళ బాధ చెపితే చాలు వెంటనే స్పందించి తను చేయగలిగిన సహాయం చేస్తారు. అంతేకాదు భార్యకు, పిల్లలకు తెలియకుండా డబ్బులు కూడా యిచ్చి ఆదరిస్తారు. నేను కష్టకాలంలో ఉన్న సమయంలో ఈయన, ఈయన కుటుంబం నాకు ఎంతో సహాయం చేసారు. నాకు ఏ విధంగా మంచిగా సహాయపడ్డారో అదేవిధంగా తన ఉద్యోగం దగ్గర ఒక స్త్రీకి సహాయపడ్డారు. అయితే ఆ స్త్రీ ఆయన మంచితనాన్ని, ప్రేమను, జాలిని, మమకారపు బుద్ధిని ఆసరాగా తీసుకొని, అన్ని సహకారాలు పొంది ఆయనను అల్లరిపాలు చేసింది. తన కుటుంబంలో చాలా సంక్షోభం సృష్టించింది. ఆయన నానా బాధలు పడి బయటపడ్డారు. ఆయన చేసిన మేలు లీగల్ అయితే ఆయన అనుభవించిన బాధ ఇల్లీగల్. ఇది నాకు తెలుసు. కాని నేనెప్పుడూ ఆయనను అడగలేదు. ఎందుకంటే అందులో ఉన్న నిజమేదో ఆయనకే తెలుసు. పైగా అది నాపని కాదు గనుక. మంచివాళ్లమీద అప్పుడప్పుడు అలా బురద పడుతూ ఉంటుంది. ఎందుకంటే అది వారి బలహీనత. చెడు ప్రచారం చేయడం కొంతమందికి సరదా, వినేవాళ్లకి అది దురద, అనుభవించేవారికి అది బురద. కాని ఇలాంటి ఫ్లాష్‌బాక్ ఉన్నవాళ్ళు ఎదుట వారిమీద బురద చల్లే ప్రయత్నాలు చేయడం మంచిదికాదని గ్రహిస్తే చాలు. పరమతండ్రి కూడా హర్షిస్తాడు.

భక్తుల్లో ఉన్న బలహీనత ఏమంటే తండ్రి చిత్తం ఏమిటో తెలుసుకోకపోవడం. అహితొపెలు చేసింది అదే. అంతగొప్ప భక్తుడైనా దావీదు విషయంలో తండ్రిచిత్తం ఎరుగలేదు. హూషై చెప్పాడు "పందులే గుంపుగా వస్తాయి, సింహం సింగిల్‌గా వస్తుంది" అని 2సమూ 17:8-10. పరమతండ్రియైన యావె దావీదును "నా హృదయ ఇష్టానుసారుడు అని అన్నాడు. అహితొపెలు భక్తుడైనాగాని అలాంటి బిరుదులు పరమతండ్రిద్వారా పొందలేదు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు (అ॥కార్య 19:11-17).

చాలామంది భక్తులతో పోల్చేసుకుని లేకపోతే పరమతండ్రి భక్తులపై హెచ్చించేసుకుని నాటకాలు ఆడుతూఉంటారు. అది వారికే నష్టం. పరమతండ్రి తన భక్తులను పనికిమాలిన వాళ్ళకు అప్పగించడు. కీర్తనలు 105:14,15., తనకిష్టమైన భక్తులు తప్పులు చేస్తే ఆయనే శిక్షిస్తాడు 2సమూ 7:14-17., తప్పుచేసిన తన సేవకులను ఎవరినీ ఆయన శిక్షించక వదలలేదు. గనుక పరమతండ్రే తన సేవకులకు తీర్పరి. గనుక తండ్రి చిత్తము ఏదో ఎరుగకుండా తండ్రి సేవకులతో యుద్ధము చేయకండి.

అపోస్తలుడైన సౌలు-బర్నబాలను ప్రత్యేకపనిమీద ప్రత్యేకపర్చుమని పరిశుద్ధాత్మతో ప్రేరేపించబడి, వారిని అభిషేకించి,పంపించారు సమాజపెద్దలు. వీరిద్దరూ కలిసి ఒక మిషనరీ ప్రయాణం చేసారు. రెండవ మిషనరీ ప్రయాణం చెయ్యాలనుకునే సరికి బర్నబా; పరిశుద్ధాత్మతో నిండుకొనిన సత్పురుషుడైన బర్నబా (అ॥కార్య 11:24) కేవలం మార్కు అను మారుపేరుగల యోహాను కొరకు అపోస్తలుడైన సౌలుతో విభేదించాడు. (అ॥కార్య 15:36-39). పరిశుద్ధాత్మ ద్వారా జంటగా కలపబడిన వీరు (13:2,3) కేవలం యోహాను విషయంలో వివాదపడి వేరైపోయారు. బర్నబా అపోస్తలుడైన సౌలు విషయంలో తండ్రి చిత్తము ఎరుగక యోహానుతో జతకట్టి సౌలుతో వివాదపడి వేరైపోయి యోహానును తీసుకొని కుప్రకు వెళ్ళాడు. (సౌలు మొదట వెళ్ళిన ప్రదేశమునకే వెళ్ళాడు) తరువాత అతనిని గూర్చి లేఖనములలో ఏమి వ్రాయబడలేదు గాని, గలతీ 2:13లో యూదుల వేషధారణలో మోసపోయెనని వ్రాయబడ్డాడు. ఏమి ఊడబొడుద్దామని యోహానుని తీసుకొని వెళ్ళాడు? సౌలులో ఉన్న ఆత్మను బర్నబా ఏమి గ్రహించాడు? ఇస్కరియెతు యూదా కూడా అంతేగదా! యషువ మెస్సీయను వదిలి వెండి రూకలకు ఆశించిపోలేదా? దేమా కూడా అంతేగదా! లోకాన్ని స్నేహించి పోలేదా? గెహాజీ కూడా అంతేగదా! పరిశుద్ధాత్మ అనుభవం కలిగినవారే తండ్రి చిత్తం ఎరుగకున్నప్పుడు పనికిమాలిన వాళ్ల సంగతి ఏముంటుంది? అపోస్తలుడైన సౌలును ఎవరు వదిలేసినా తండ్రి వదలలేదు. తండ్రిని ఆయన వదలలేదు.

మీరు ఎంత గొప్ప భక్తులయినా ముందు పరమతండ్రి చిత్తం మీపట్ల, మీరు చెడుగా ప్రచారం చేస్తున్న వారిపట్ల ఎలావుందో తెలుసుకోండి. లేకపోతే అహితొపెలు, బర్నబాల్లా ఉంటుంది మీ బ్రతుకు. కాబట్టి జాగ్రత్తగా ఉండండి.

## ఎడిటర్ నోట్:

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac Kusuma
Online A/C No. **30961655735**
Bank Code 12692
State Bank of India
Malikipuram-533 253, E.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. ABG **10025001028**
Bank Code 0361
Andhra Bank,
Malikipuram-533 253, E.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. **62128006892**
Bank Code 21219
State Bank of Hyderabad,
Malikipuram-533 253, E.G.Dt

Hyderabad Address:
AOTLE-INDIA, P.B.No-28, Jeedimetla P.O., Hyderabad - 500 055

# ప్రింటింగ్ స్పాన్సర్స్ కావలెను

ప్రియ పాఠకులకు షలోం. ఇదివరకు మనం ప్రింట్ చేసిన చిన్న కరపత్రములు చాలా చక్కగా ప్రజలలో పనిచేసినవి. వాటి ద్వారా అనేకమంది సత్యసంబంధులైన విశ్వాసులు, బోధకులు ఎంతో బలపడ్డారు, స్థిరపడ్డారు. అంతేకాకుండా అనేకమందికి బహుబలమైన వాక్యం అందించేవారిగా అనుభవము సంపాదించారు. ఆఖరికి వారి బైబిళ్ళలో ప్రసంగదీపికల్లా మన పత్రికలు ఉపయోగించుకుంటున్నారు. మనం ప్రింట్ చేసిన పత్రికలు తక్కువ మోతాదుల్లో ఉన్నప్పటికీ, వాటికి జెరాక్స్ తీసి పంచిన వారు ఎంతోమంది ఉన్నారు. వాక్యం ద్వారా ఎదిరించలేని తప్పుడుబోధకులకు వారు జెరాక్స్ తీసి పంపించి నోరు ముయ్యించిన సంఘటనలు ఎన్నో మనకు తెలుసు. గనుక వాటినన్నిటినీ మరళా మనం రీప్రింట్ చేయవలసి ఉంది. గనుక మీ వంతు సహకారం అందించి వాటి రీప్రింట్ కొరకు మీరు సహాయపడవలసినదిగా కోరుచున్నాము. ఇదివరకు మనం ప్రింట్ చేసిన కరపత్రముల లిస్ట్ ఈ క్రింద పొందుపరుస్తున్నాము చూడండి. మీకు ఎవరెవరికి పత్రికలు అవసరమో మాకు వ్రాయండి రీప్రింట్ అవ్వగానే మీకు పంపిస్తాము. ఈ పరిచర్యలో పాలుపొందు ప్రతీ ఒక్కొక్కరినీ పరమతండ్రియైన యావె (యషువ మెస్సీయ) అత్యధికరముగా దీవించి ఆశీర్వదించును గాక!

1. అబద్ధబోధకుల ఆదివారం ఆరాధన
2. అబద్ధబోధకుల గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే
3. అబద్ధబోధకుల లెంట్ దినములు
4. అబద్ధబోధకుల క్రిస్టమస్
5. అబద్ధబోధకుల ప్రభురాత్రి భోజన సంస్కారము
6. అబద్ధబోధకుల యేసునామము
7. అబద్ధబోధకుల మట్టలాదివారము
8. అబద్ధబోధకుల క్రొత్తసంవత్సరము జనవరి 1
9. అబద్ధబోధకుల వాచ్‌నైట్ సర్వీస్ డిశెంబర్ 31
10. అబద్ధబోధకుల పెండ్లికాని పరిచర్యలు
11. అబద్ధబోధకుల అపవిత్రనామములు
12. అబద్ధబోధకుల బాప్తీస్మములు
13. అబద్ధబోధకుల వాక్యంలో లేని దినములు
14. అబద్ధబోధకుల సంస్థలు-సంఘాలు
15. అబద్ధబోధకుల బైబిలు సొసైటీ-1
16. అబద్ధబోధకుల త్రిత్వం-దిత్వం 1,2
17. అబద్ధబోధకుల వితర్కవాదములు
18. అబద్ధబోధకుల గుణలక్షణములు
19. అబద్ధబోధకుల యహ్వె/య:వ: నామములు
20. అబద్ధబోధకుల పెంతెకోస్తు సీవాన్ 6
21. అబద్ధబోధకుల తెలుగు, ఇంగ్లిష్, గ్రీకు బైబిల్స్
22. అబద్ధబోధకుల లూనార్ షబ్బాత్
23. అబద్ధబోధకుల వాక్యంలో లేని పండుగలు
24. అంత్యకాలంలో అబద్ధబోధకులు ఎవరు?
25. అబద్ధబోధకుల ఆశ్రమాలు, నాయకత్వం
26. అబద్ధబోధకులైన స్త్రీలు
27. అబద్ధబోధకుల బైబిల్స్ మరియు తప్పుడు తర్జుమాలు
28. ఎవడీ జయశాలి ప్రకటన 6:2
29. సర్వజనులకు ఒక్కడే పరమాత్ముడు
30. బాప్తీస్మం అంటే ఏమిటి? ఏ నామంలో పొందాలి?
31. ఎవరీ రెవరెండ్లు?
32. ఆయన నిజమైన పేరేమో నీకు తెలియునా?
33. క్రైస్తవ సంస్థలు - మెస్సీయ సమాజము
34. అపోస్తలులు యూదులా లేక క్రైస్తవులా?
35. నిజమైన షబ్బాతీయుని నియమములు
36. మెస్సీయ సమాజములో నిజమైన సేవకులు
37. యేసునామము వారి మోసం
38. గల్ఫ్ దేశములో క్రైస్తవుల స్థితి
39. మెస్సీయ నిజమరణపునరుత్థాన దినములు అబీబ్ 14-17
40. యషువ మెస్సీయ జన్మదినము ఎతానీమ్ 15
41. మీసములు-గడ్డములు తీసివేయుట బోధకులకు తగునా?
42. ఆది అపోస్తలులకు యేసు క్రీస్తు నామము తెలుసా?
43. బైబిలు పండుగలు
44. ఆది అపోస్తలుల సమాజము మీకు తెలుసా?
45. యేసునామము బాప్తీస్మము వాక్యానుసారమేనా?
46. తెలుగు బైబిలు చరిత్ర
47. మీరు పొందిన బాప్తీస్మం వాక్యానుసారమేనా?
48. మీరు క్రైస్తవులా? అయితే ఇది మీకోసమే
49. ఆది అపోస్తలులు-నకిలీ అపోస్తలులు
50. ప్రభుదినము ఆదివారమా? లేక శనివారమా?
51. అబద్ధబోధకుల సున్నతి
52. అబద్ధబోధకుల కౌజుపిట్ట సంఘాలు
53. యషువ మెస్సీయ నామములో అబద్ధబోధకులు

# యషువ మెస్సీయ ఎవరు ఎప్పటివాడు? యేసుక్రీస్తు ఎవరు ఎప్పటివాడు?

మొదటి శతాబ్దంలోని యషువ మెస్సీయ శిష్యులకు యేసుక్రీస్తు అనే పేరు తెలియదు. అటులనే ఈసోస్ క్రిస్తోస్, జీసస్ క్రైస్ట్, ఈసా మస్సి మొదలగు పేర్లు వారికి తెలియవు. వారు యషువ మెస్సీయను మాత్రమే ఎరుగుదురు. వారు ఆ నామమునే బోధించారు. ఆ నామములోనే బాప్తీస్మములు ఇచ్చారు. నేడు చాలామంది వాక్యము, చరిత్ర, కాలము ఎరుగని క్రైస్తవ బోధకులు, విశ్వాసులు యషువ మెస్సీయ నామమును బోధించువారిని అబద్ధబోధకులని రకరకాల పేర్లతో నిందిస్తూ దూషిస్తూ ఉన్నారు. వాస్తవానికి ఎవరు అబద్ధబోధకులో ఈ క్రింది చార్టును పరిశీలించి సత్యమును గ్రహించవలసినదిగా పాఠకులను కోరుచున్నాము. ఉదా:- మొదటి శతాబ్దంలో అపోస్తలుడైన సౌలు తిమోతికి ఫోన్ చేసి మాట్లాడాడు అని నేను బోధిస్తే మీరు నమ్ముతారా? నమ్మరు. ఎందుకంటే ఆ కాలంలో ఫోన్లు లేవు. అదేవిధంగా అపోస్తలుడైన పేతురు యోహానులు కలిసి విమానంలో గాని, బస్సులో గాని లేక మోటార్‌సైకిల్‌పై గాని లేక కారులో గాని ప్రయాణం చేసారని గాని నేను బోధిస్తే మీరు నమ్ముతారా? నమ్మరు. ఎందుకంటే ఆ కాలంలో అవి లేవు గనుక. అదే విధంగా అపోస్తలుల కాలంలో అంటే మొదటి శతాబ్దంలో యేసుక్రీస్తు అనే పేరు లేదు, అది వారికి తెలియదు. తెలుగు బైబిలు చరిత్ర చదవండి. ఈ క్రింది చార్టును పరిశీలించండి. యేసుక్రీస్తు అనే పేరు 1818లో మాత్రమే వచ్చినది.

## క్రైస్తవుల్లారా! మోసపోకండి

## యషువ మెస్సీయ శిష్యులకు యేసుక్రీస్తు నామము తెలియదు




### మొదటి శతాబ్దం

**BC04:** యషువ మెస్సీయ జననం (పర్ణశాలల పండుగ)

**AD 31** :యషువ మెస్సీయ మరణం (పస్కా పండుగ)

ఆయన జీవించినది $33^{1/2}$సం॥లు

ఆయన సేవ చేసినది $3^{1/2}$సం॥లు

మెస్సీయ శిష్యుల లేఖ అ॥కార్య 15:23-35

**క్రొత్తనిబంధన పుస్తకములు వ్రాయబడిన కాలము:**


1. 45-50............ యాకోబు పత్రిక
2. 49-52............గలతీ పత్రిక
3. 50..................మత్తయి సువార్త
4. 51..................1థెస్సలోనీక పత్రిక
5. 51..................2థెస్సలోనీక పత్రిక
6. 56..................1కొరింథీ పత్రిక
7. 57..................2కొరింథీ పత్రిక
8. 57,58............. రోమా పత్రిక
9. 60..................లూకా సువార్త
10. 60..................అపోస్తలుల కార్యములు
11. 60..................ఎఫెస్సీ పత్రిక
12. 60.................. ఫిలిప్పీ పత్రిక
13. 60..................కొలస్సీ పత్రిక
14. 60..................హెబ్రీ పత్రిక
15. 60..................ఫిలేమోను పత్రిక
16. 64..................1తిమోతి పత్రిక
17. 65..................తీతు పత్రిక
18. 65..................1పేతురు పత్రిక
19. 66..................2పేతురు పత్రిక
20. 67..................2తిమోతి పత్రిక
21. 68..................మార్కు సువార్త
22. 68..................యూదా పత్రిక
23. 85-90............ యోహాను సువార్త
24. 90-95............ 1యోహాను పత్రిక
25. 90-95............ 2యోహాను పత్రిక
26. 90-95............ 3యోహాను పత్రిక
27. 95-100...........ప్రకటన గ్రంథం




### 2-5వ శతాబ్దం

హెబ్రీ బైబిల్ (అ॥కార్య 21 :40, 22:1, 26:14)

| | |
|---|---|
| ఆయన పేరు | : యషువ మెషియాక్ |
| అరామయిక్ బైబిల్ | : యెషువ మెస్సీయ |
| గ్రీకు, లాటిన్ వల్గేట్ బైబిల్స్ | : ఈసు క్రిస్టి |
| 405 జెరోమ్ లాటిన్ వల్గేట్ | : ఈసు క్రిస్టి |
| నోవ వల్గేటా బైబిల్ | : ఈసు క్రిస్టి |
| లాటిన్ వల్గేట్ బైబిల్ | : ఈసు క్రిస్టి |
| బిబ్లియ సాక్రా వల్గెటా | : ఈసు క్రిస్టి |





**మూడు భాషలు : యోహాను 19:20**

1. హెబ్రీ : యషువ హ నజ్రీ మెలెక్ హ యహుదిమ్
2. గ్రీకు : యషువ హ నజరోయస్ హు బసిలియస్ ఐయోడయన్
3. రోమా : యషువ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (INRI)




### 13-16వ శతాబ్దం

| | | |
|---|---|---|
| 1380 | జాన్ విక్లిఫ్ న్యూటెస్ట్‌మెంట్ (మొట్టమొదటి చేతి ప్రతి ఇంగ్లిష్ బైబిలు) | : ఈసస్ క్రిస్ట్ |
| 1455 | జాన్ విక్లిఫ్ న్యూటెస్ట్‌మెంట్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1519 | ఇరాస్మస్ బైబిల్ (గ్రీకు/లాటిన్) | : ఈసస్ క్రిస్టి |
| 1522 | మార్టిన్ లూథర్ న్యూటెస్ట్‌మెంట్ | : ఈసస్ క్రిస్టి |
| 1535 | మైల్స్ కోవర్‌డేల్ బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1537 | మాథ్యూ బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1541 | గ్రేట్ బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1549 | టిండేల్ బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1550 | స్టెఫనాస్ బైబిల్ (గ్రీకు) | : ఈసోస్ క్రిస్టోస్ |
| 1551 | టావెర్‌నర్స్ బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1552 | జగ్స్ టిండేల్ న్యూటెస్ట్‌మెంట్ | : ఈసస్ క్రిస్టి |
| 1557 | జెనెవా బైబిల్ | : ఈసస్ క్రిస్టి |
| 1568 | బిషప్స్ బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1569 | స్పేనిష్ "బేర్" బైబిల్ | : ఈసు క్రిస్టో |
| 1582 | డవేరీమ్స్ | : ఈసస్ క్రైస్ట్ |
| 1583 | జెనెవా బైబిల్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1599 | హట్టర్ పోలీగ్లాట్ | : ఈసు క్రిస్టో, ఈసస్ క్రిస్ట్ |
| 1611 | కింగ్ జేమ్స్ వెర్షన్ | : ఈసస్ క్రిస్ట్ |
| 1624 | టెక్స్టస్ రెసిప్టస్ | : ఈసో క్రిస్టో |




### 18-20వ శతాబ్దం

| | |
|---|---|
| 1709 | మొదటి ఇంగ్లిష్ అమెరికన్‌బైబిల్: జీసస్ క్రైస్ట్ |
| 1712 | తెలుగు బైబిలు తర్జుమా మొదలుపెట్టుట |
| 1715 | తమిళ బైబిలు తర్జుమా (జీగెన్‌బాగ్ చేసెను) |
| 1719 | బెంజమిన్ షుల్జ్ తర్జుమాను కొనసాగించెను |
| 1727 | తెలుగు బైబిల్(క్రొ.ని) తర్జుమా(బెంజమిన్ షుల్జ్) |
| 1731 | జాన్ విక్లిఫ్ బైబిల్ (ప్రింట్ అవ్వుట) |
| 1732 | తెలుగు బైబిల్(పా.ని) తర్జుమా(బెంజమిన్ షుల్జ్) |
| 1795 | కెప్టెన్ డాట్స్ తర్జుమా చేసెను |
| 1805 | విలియం కేరి, మార్ష్‌మన్, వార్డు అను త్రిమూర్తులు |
| 1799-1834 | : విలియం కేరి |
| 1804 | బ్రిటీష్ అండ్ ఫారీన్ బైబిల్ సొసైటీ |
| 1818 | తెలుగు క్రొ.ని (ప్రింట్ అవ్వుట): **యేసు క్రీస్తు** (ఆనందరాయరు అనే బ్రాహ్మణుడు తర్జుమా చేసెను) |
| 1831 | ఆదికాండము తెలుగులో ప్రచురించబడెను |
| 1838 | లూకా సువార్త (సి.పి. బ్రౌన్) ప్రచురించబడెను |
| 1844 | సువార్తలు, అ॥కార్యలు, రోమా ప్రచురించబడెను |
| 1857 | పాతనిబంధనను ముద్రించిరి |
| 1881 | తెలుగు బైబిలు బాప్టిస్ట్‌వారు |
| 1904 | ప్రస్తుతం తెలుగు వారు వాడుతున్న బైబిల్ |
| 1911 | సవరించబడిన బైబిలు |
| 1924 | నవనిబంధన (లక్కవరం జమీందారు) |
| 1941 | తెలుగు రిఫరెన్సు బైబిలు |
| 1953 | వాడుకలో ఉన్న బైబిలు |




compiled and designed by

Bro. Isaac E. Kusuma
website: www.aotle-india.org
e-mail:isaacekusuma@gmail.com
For further queries please call us at : 9849385038
92989 03470

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved